WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

3-2-2025





## స్నేహానికి కొత్త ఊపిరి

- మళ్లీ బాల్యంలోకి ప్రయాణం
- మూడు దశాబ్దాల తర్వాత విద్యార్థుల సందడి
- తనికెళ్లలో మధుర జ్ఞాపకాల సమ్మేళనం
- ఆట, పాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు

06



## తెలంగాణ క్రికెట్ గర్వం

- భద్రాచలంకు చెందిన యువ క్రికెటర్
- అండర్-19 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన
- బ్యాటింగ్, బౌలింగ్‌లో సమగ్ర ప్రతిభ
- 7 మ్యాచుల్లో 309 పరుగులు
- స్కాట్లాండ్‌పై 110 పరుగుల సెంచరీ
- 7 వికెట్లతో ఆల్‌రౌండర్‌గా ప్రతిభ
- చిన్నతనం నుంచి క్రికెట్‌తో అనుబంధం
- మూడో తరగతి నుంచే క్రికెట్ ఆసక్తి

ప్రధాన వార్త మెయిన్‌లో



# ముహూర్తం ఫిబ్రవరి 15

- పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్..
- వైరా పర్యటనలో మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు..
- అధికారం ఉంది కదా అని ఎవరైనా అడ్డగోలుగా వ్యవహరించోద్దన్న మంత్రి పొంగులేటి

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై కీలక ప్రకటన చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈనెల 15లోపు పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు.



04 ఖమ్మం, మహా



## ప్రజల కోసమే టిఆర్ఎస్ పార్టీ

- కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వం తో రైతులకు తీవ్ర అన్యాయం
- సమాజంలో విభేదాలు సృష్టించడమే రేవంత్ పని
- మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

02

# ప్రజల కోసమే టిఆర్ఎస్ పార్టీ

- కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ అభివృద్ధి
- కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులకు తీవ్ర అన్యాయం
- సమాజంలో విభేదాలు సృష్టించడమే రేవంత్ పని
- తెలంగాణను నెంబర్ వన్‌గా కెసిఆర్ తీర్చిదిద్దారు
- మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం , ఫిబ్రవరి 2 , మహా:** ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం నాడు ఖమ్మం నగరంలో బిఆర్ఎస్ పార్టీ క్యాలండర్, డైరీ ఆవిష్కరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం మరింత పనిచేసే సంకల్పంతో పింక్ డైరీని ప్రస్తుతానికి ప్రజల చేతుల్లో ఉండాలని కోరారు. ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పార్టీ కృషి కొనసాగిస్తుందనే నమ్మకాన్ని ప్రజల్లో ఏర్పరచే ప్రయత్నంలో ఉన్నామని తెలిపారు. మనం డైరీలో వచ్చే ప్రతి అంశాన్ని ప్రజాసమస్యల పరిష్కారం కోసం పరిమితి చేయాలి” అని అన్నారు. పువ్వాడ తన ప్రసంగంలో రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేశారు.”రేవంత్ రెడ్డి చెప్పిన ప్రజా పాలన, పామ్ హౌస్ పాలన ఎందుకు నిలబడుతుందో చూద్దాం”, అంటూ పలు విమర్శలు చేయడం జరిగింది. పార్టీ చేర్పు కార్యక్రమాలు, ప్రజలు తిరస్కరించిన సర్వేలు ఆయన పనితీరు గురించి వెల్లడించాయని చెప్పారు. “ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాగ్రత్తలు తీసుకోకుండా రేవంత్ రెడ్డి కేవలం రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా కెసిఆర్ నిలిపారని వివరించారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి నలదిశల సాగిపోయిందని, ద్వారా అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందని చెప్పకొచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కూల్చివేతలే తప్ప ప్రజా సంస్కరణలు చేపట్టలేదని అన్నారు. మాయమాటలతో కాలం గడుపుతున్నారు తప్ప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీలను నూటికి నూరు శాతం అమలు చేశామని చెబుతున్న కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి వారి యొక్క పరిస్థితి ఏమిటో తెలుసుకుంటే తేటతెల్లమవుతుందని చెప్పారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ పేరుతో రైతులని మోసం చేశారని, అంతేకాకుండా ఏడాదిన్నర కాలం నుంచి రైతు భరోసా ఇవ్వకుండా మాయమాటలు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. రకరకాల సర్వేలు, సమీక్షలు, గ్రామ సభలు పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాజంలో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు తప్ప అభివృద్ధిపై ధ్యాస పెట్టడం లేదని పేర్కొన్నారు. తాను ఖమ్మంలో మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి ఏ విధంగా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఇప్పుడు అభివృద్ధి ఏమిటో అని ప్రజల గమనిస్తున్నారని చెప్పకు వచ్చారు. ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ పాలన కోసమే ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కేవలం ఒక్క సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు వ్యతిరేకత చూపిస్తున్నారని చెప్పకొచ్చారు. ప్రతి కార్యకర్త నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను గమనిస్తూ ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే దశగా కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి హితో పలికారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్ జె సి కృష్ణ, టేకులపల్లి సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, ఇతర ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల్ని ముంచే బడ్జెట్... కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్

**కూసుమంచి, ఫిబ్రవరి 2, మహా:** పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని కాదు పేదల్ని ముంచే బడ్జెట్ లా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ గా, పేదలకు, మధ్యతరగతికి వ్యతిరేకంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా ఉందని వ్యవసారంగంపై రైతులపై ,తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని, వికసిత భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు మినహాయించి అన్ని వర్గాలను విస్మరించిందని స్పష్టం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత ఏడాది కేటాయించిన రూ .86 కోట్లను మాత్రమే మళ్ళీ ఈ బడ్జెట్లో చూపించారని విమర్శించారు. ఆహార భద్రతలకు గత సంవత్సరం బడ్జెట్లో రూ .2.75 లక్షల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ .2.4 లక్షల కోట్లకు కుదించటం దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో కంటే కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టానికి గత బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఈ సంవత్సరం ఇంకా కుదిరించిందని, ఎస్సీ ,ఎస్టీ, సబ్ ప్లాన్ కేటాయింపుల్లో, సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిపులు, రియింబర్స్ మెంట్,సామాజిక పింఛన్లు, అంగన్వాడి కేంద్రాలకు, నిధులు కేటాయింపులు వంటి వాటి ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## స్నేహానికన్న మిన్న.. లోకాన లేదురా

37 ఏళ్ళ తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి సంగతులు చెప్పుకొని మురిసిపోయిన పూర్వ విద్యార్థులు

పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు




**కూసుమంచి, ఫిబ్రవరి 02, మహా:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988 -89 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 37 ఏళ్ళ తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం వీరి ఆత్మీయ కలయికకు కూసుమంచి పాత జిల్లా పరిషత్ హై స్కూల్ వేదికగా మారింది. ఆదివారం ఈ పూర్వ విద్యార్థులను కొండా నరసయ్య, మాదాసు ఉపేందర్ రావు, నలగాటి ప్రసన్న రాజ్, బండారుపల్లి శ్రీనివాసరావు లు కలిసి ఒక చోట కలిపారు. అనంతరం 37 సంవత్సరాల తర్వాత కలిసిన వీళ్ళు ఒక్కసారిగా తమ చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజుల్లో ఎలా ఉండేవారు ఎలాంటి పేర్లతో పిలుచుకునే వారు వారు చేసిన తుంటరి పనులు వంటివి చెప్పుకొని మురిసిపోయారు. ఆనాడు చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు చెప్పుకున్నారు. తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరి ముఖంలో ఎంతో ఆనందం సంతోషం కనిపించింది. ఈ కలయిక తమలోని ఎంతో ఆనందం ఆత్మస్థైర్యం నింపిందని ఒకరికొకరు అలింగనం చేసుకుని చెప్పుకున్నారు. తపన ఒకచోట కలిపిన పూర్వ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. అదేవిధంగా విద్య అభివృద్ధికి సేవా కార్యక్రమాలకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో చర్చించుకున్నారు. పూర్వ విద్యార్థుల సందడితో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. ప్రధానోపాధ్యాయులు శ్రీరామారావు, ప్రధానో పాధ్యాయురాలు విశాలక్ష్మి,రమణమ్మ మాట్లాడుతూ.. చెడిపోని బంధం స్నేహబంధం మాత్రమేనని అది విద్యార్థి దశలోనే వెల్లివిరుస్తుందని గుర్తు చేశారు. ఆస్తులు కూడబెట్టిన రాని ఆనందం తన వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానానికి వెళితే ఆ ఉపాధ్యాయులకి కలిగే తృప్తి ఆనిర్వర్చనీయమని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భారీ శ్రీనివాస్, కలీం, సోందు, అక్కులయ్య, తిరుమలేష్, రామనాథం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో అంతర్జాతీయ స్థాయి యోగా శిక్షణ కేంద్రం ప్రారంభం

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 2, మహా:** ఆరోగ్య సాధనగా నిలిచే యోగా ఇప్పుడు ఖమ్మంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అందుబాటులోకి వచ్చింది. వర్తమాన్ యోగా అంతర్జాతీయ శిక్షణ కేంద్రం ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యోగా మానసిక ప్రశాంతతకు, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వంటిదని పేర్కొన్నారు. “ఇలాంటి శిక్షణా కేంద్రాలు భవిష్యత్తు తరాలకు ఆరోగ్య భరోసా కల్పిస్తాయి” అని అన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. కేంద్ర నిర్వాహకులు ఆదినారాయణ, సంధ్యా, సమతలతో పాటు అనేక మంది యోగా గురువుల సమక్షంలో ప్రారంభమైన ఈ కేంద్రంలో ప్రామాణిక యోగా శిక్షణా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సాధారణ యోగా, చికిత్సా యోగా, గర్భిణీ యోగా, మృదువైన యోగా, ప్రత్యేక శిక్షణ తరగతులు ఇందులో ఉంటాయి. యోగా ద్వారా ఒత్తిడి నివారణ, ఆరోగ్య రక్షణ, జీవనశైలి మెరుగుదలకు ప్రజలు ఆసక్తి చూపించాలని నిర్వాహకులు సూచించారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందే విధంగా శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కేంద్రాన్ని వినియోగించుకోవాలి అని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు.

# జగత్ విజేత టీం ఇండియాకు మంత్రి పొంగులేటి అభినందనలు

**ఖమ్మం, ఫిబ్రవరి 2, మహా:** మహిళల అండర్–19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.



# మళ్లీ సర్వే చేశాకే ఇందిరమ్మ ఇండ్లు

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 2 , మహా:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం మరోసారి సర్వే చేపట్టనుంది. ఇటీవల గ్రామసభల్లో వచ్చిన అభ్యంతరాలు, కొత్తగా వచ్చిన దరఖాస్తులను మళ్లీ పరిశీలించాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఆదేశాలు జారీ చేశారు. మూడు కేటగిరీలుగా దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు మూడు కేటగిరీలుగా విభజించారు. ఎల్%–%1లో సొంత స్థలం ఉండి ఇల్లు లేనివాళ్లు, ఎల్–2 లో స్థలం, ఇల్లు రెండూ లేని వాళ్లు, ఎల్%–%3లో అద్దె/రేకులు/పెంకుటిళ్లలో ఉన్నవారిని చేర్చారు. ప్రస్తుతం ఎల్–1 విభాగంలో ఉన్న దరఖాస్తుదారులకు ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పొంగులేటి సానుకూలత

- జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు
- జుజూబి మాటలు నేను చెప్పను..
- ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు



## జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు

జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు... వాళ్ల సాధక బాధకాలు నాకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృధా కావద్దని.. ఆ దిశగానే నా ప్రయత్నం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎలా వీలైతే అలా... నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటివాటిని పట్టించుకోను, కాని జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి తో వున్నానని స్పష్టం చేసారు కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దాం అన్నారు.

**ఖమ్మం, ఫిబ్రవరి 2, మహా:** జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా... నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్ గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు బ్యూరో సయ్యద్ ఖదీర్, నవ తెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్ రావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియా టుడే బ్యూరో సంజీవరావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్ రావు, మహా టివి రామకృష్ణ, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లాహ్, అర్షిన్ , వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్ మూర్తి, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 2, మహా:** న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అంకితభావంతో పనిచేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు. సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా న్యాయవాదులు ఎదురుచూస్తున్న న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందేలా కాంగ్రెస్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఇతర పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, ఈ నియామక ప్రక్రియలో స్థానిక మంత్రుల సహకారం తీసుకుంటామని తెలిపారు. న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రస్తుతం ఉన్న రెండు లక్షల నుండి ఐదు లక్షలకు పెంచేందుకు కృషి చేస్తానని, తెలంగాణ బార్ కౌన్సిల్ డెత్ బెనిఫిట్‌ను నాలుగు లక్షల నుండి పది లక్షలకు పెంచే ప్రయత్నం చేస్తున్నామని స్పష్టం చేశారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తామనే హామీ ఇచ్చారు. యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ద్వారా వారిలో నైపుణ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 41 సీఆర్‌పీసీ సవరణలకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని పేర్కొన్నారు. గత ఆరు నెలల క్రితం ఖమ్మం జిల్లా లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ స్థాయిలో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామని పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు, సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి, సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

04
FOLLOW: @ANNTELUGU
3-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ముహూర్తం ఫిబ్రవరి 15

**పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్..**

**వైరా పర్యటనలో మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు..**

**అధికారం ఉంది కదా అని ఎవరైనా అడ్డగోలుగా వ్యవహరించొద్దన్న మంత్రి పొంగులేటి**

**పంచాయతీ ఎన్నికల్లో జాగ్రత్తగా పని చేయాలని నాయకులకు ఆదేశం..**

**వర్గాలు లేకుండా గెలిచే వారిని అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, ఫిబ్రవరి 2 , మహా:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై కీలక ప్రకటన చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈనెల 15లోపు పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. పంచాయితీ ఎన్నికలలోపు అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అసత్యమని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణలో కులగణన, రిజర్వేషన్ల అంశంపై కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈరోజు కులగణన నివేదిక కేబినెట్ సబ్ కమిటీకి అందించగా, త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తయిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఏడాది పూర్తి కావొస్తున్న సందర్భంగా అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంటోంది. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, నెరవేర్చని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించాలని యత్నిస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నాయి.



# ఉప ముఖ్యమంత్రి భట్టికి కృతజ్ఞతలు



**మధిర, ఫిబ్రవరి 02,మహా:** మధిర మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని హైదరాబాద్ ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ నేతృత్వంలో కలిసి నూతన మార్కెట్ పాలకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి,డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ ,బానోత్ రమణా నాయక్ ,వేల్పుల చెంచు ,షేక్ షన్ను,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు తదితరులు భట్టి విక్రమార్క ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపి ఇచ్చిన పదవిని అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తామని తెలియజేశారు.

# ట్రేడ్ లైసెన్స్ వసూళ్లకు ప్రత్యేక చర్యలు



**ఖమ్మం సిటీ, ఫిబ్రవరి2, మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లలో ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను సమర్థవంతంగా చేపట్టేందుకు మున్సిపల్ అధికారుల చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా, డివిజన్ల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జవాన్లకు, సానిటరీ సూపర్వైజర్లకు ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడానికి అవసరమైన పుస్తకాలను ఈరోజు ఉదయం అసిస్టెంట్ కమిషనర్ అందజేశారు. వ్యాపారస్తులు తమ షాపులకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం, రెన్యువల్ చేయడం తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న దుకాణాలకు నోటీసులు జారీ చేసే పనిలో వేగం పెంచాలని సూచించారు. ఈ నేపథ్యంలో, ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం కొనసాగిస్తే లేదా రెన్యువల్ చేయించకుంటే, సంబంధిత షాపు యజమానులపై రెండింతల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, వ్యాపారస్తులు నిర్దేశిత గడువులోగా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం



**వైరా, ఫిబ్రవరి 2 , మహా:** వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చారిత్రాత్మక ఆలయాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపించనున్నట్లు తెలిపారు. తీర్థయాత్రికులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ సహాయంతో ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మూడు కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో అభిషేక మండపం, కళ్యాణ మండపం, వేదిక, కాటేజీలు, టాయిలెట్స్ నిర్మాణాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన భట్టి విక్రమార్క, ఇప్పటికే పూర్తి అయిన పనులపై అధికారులను ప్రశ్నించారు. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తయ్యేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ పాల్గొన్నారు.

# అవకాశాలు కల్పించే వ్యవస్థను నిర్మించుకున్నపుడే జనవిజయం



**బోనకల్, ఫిబ్రవరి02,మహా:** నేను మనములో ఒదగడమే జనవిజయం అవుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి రెండు రకాల విజయాలు సాధించాలన్నారు. వ్యక్తిగత విజయాలు, సమిష్టి విజయాలు ఉంటాయన్నారు. రెండింటినీ సమన్వయం చేసుకుంటూ సమాజాన్ని అత్యున్నతంగా మానవీకరించడం కోసం కలిసి శ్రమించే తత్వం అలవాటు చేసుకోవాలన్నారు. నేను అనే ఆత్మవిశ్వాసం, నేనే అనే అహంకారం రెండింటికీ చాలా తేడా ఉందన్నారు. నేనెవరికంటే తక్కువా కాదు అదే సందర్భంలో ఎవరికంటే ఎక్కువా కాదు అనేది ఆత్మవిశ్వాసం అవుతుందన్నారు. ఇతరుల ఎదుగుదలను ఓర్వలేకపోవడం, సమిష్టితత్త్వంకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం వంటివి నేనే అనే అహంకారతత్వంను పెంచుతుందన్నారు. మనిషి అసలైన వ్యక్తిత్వం వికాసం పొందడం సామ్యవాద వ్యవస్థలోనే సాధ్యమౌతుందన్నారు. సమిష్టి తత్వంను గుర్తించలేని ఆత్మవిశ్వాసంతో ప్రయోజనం కంటే ప్రమాదమే ఎక్కువ అన్నారు. వ్యక్తి కంటే వ్యవస్థ ఎపుడూ గొప్పదని గుర్తించాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి వెంకట అప్పారావు, చలమల హరికిషన్ రావు, కుక్కల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శీనన్నకు శుభాకాంక్షలు

## కూసుమంచిలో ఘనంగా "బీఎస్ఆర్" పుట్టిన రోజు వేడుకలు



**పాలేరు, ఫిబ్రవరి 2, మహా:** చిన్న బాస్ బీఎస్ఆర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు . కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వాదం పొందానని, ఆయన తో పాటు ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదించారని అన్నారు. మీరందరు నాపై ప్రేమను ఉంచి నేరుగా కొందరు, ఫోన్ చేసి కొందరు నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరమని అన్నారు. మీ రుణం తీరలేనిది, మీ అందరికి రుణపడి ఉంటానని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోనే మా జీవితం ఉంటుందని, ఆయన మాటే మాకు శాసనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో పార్టీ బలోపేతం కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్ పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, బానోతు రవికుమార్, జర్పుల సురేష్, చాట్ల సత్యనారాయణ, కొండా మహిపాల్, మునగంటి రాములు, వీరారెడ్డి, సైదా నాయక్, పవన్ రెడ్డి , హలావత్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 మహా:** మండలం లోని బుద్దారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సామినేని వెంకయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఆదివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి పరామర్శించారు. ఆయన చిత్ర పటంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ సామినేని శిరీషా వాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. నేలకొండపల్లి సోసైటీ చైర్మన్ కోటి సైదా రెడ్డి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, అనగాని నరసింహారావు, ఎండీ వాజీద్. మాదాసు ఆదాంపాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# స్నేహానికి కొత్త ఊపిరి

## మళ్లీ బాల్యంలోకి ప్రయాణం

## మూడు దశాబ్దాల తర్వాత విద్యార్థుల సందడి

## తనికెళ్లలో మధుర జ్ఞాపకాల సమ్మేళనం

## ఆట, పాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు

## హృదయాన్ని తడిపిన వీడ్కోలు

**ఖమ్మం, ఫిబ్రవరి 2.మహా:** జీవితంలో కొన్ని మధుర జ్ఞాపకాలు మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి. సమయంతో పాటు మారిపోయిన మనుషులు, స్థలాలు, బాధ్యతల మధ్య బాల్యం నాటి మిత్రులను కలుసుకోవడం ఓ అనిర్వచనీయ అనుభూతి. ఈ తరహా అపురూపమైన సంఘటన తనికెళ్లలో 1991-92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనంగా మారింది.

### మళ్లీ బాల్యంలోకి ప్రయాణం

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, తనికెళ్లలో ఒకే తరగతిలో చదివిన 50 మంది విద్యార్థులు మూడు దశాబ్దాల విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ఖమ్మం, మహబూబాబాద్, తిరువూరు, అమ్మ పాలెం, తనికెళ్ల వంటి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఈ విద్యార్థుల హృదయాలు మళ్లీ బాల్యం వైపు పయనించాయి. పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టగానే మూడున్నర దశాబ్దాల కిందటి జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గడియారం ఒక్కసారిగా గతాన్ని తట్టి లేపినట్లు, నాటి రోజులు మళ్లీ జీవం పోసుకున్నట్లుగా అనిపించింది.

### గురువులను కలిసిన మధురక్షణాలు

అప్పట్లో విద్యాబోధనతోపాటు మార్గనిర్దేశం చేసిన గురువులను మళ్లీ కలుసుకోవడం విద్యార్థులకు అపూర్వమైన అనుభూతినిచ్చింది. గురువులైన చుంచు.విజయలక్ష్మి, అరవండి. విజయశ్రీ, కనపర్తి వెంకటేశ్వర్లు, మద్దిరెడ్డి. చెన్నారెడ్డి లను ఘనంగా సత్కరించారు. "మీరు మేము సాధించిన విజయాలకు మూలసూత్రం," అంటూ విద్యార్థులు గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువులు మాట్లాడుతూ, విద్యార్థులందరూ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ జీవన మార్గాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. "మీరు ఎక్కడ ఉన్నా మంచిగా ఉండాలి, నిబద్ధతతో ముందుకు సాగాలి," అని ఆశీర్వచనాలు అందించారు.

### భావోద్వేగ సంభాషణలు

సమ్మేళనంలో హాజరైన ప్రతి విద్యార్థి తన అనుభవాలను పంచుకుంటూ, బాల్యంలో జరిగిన సంఘటనలను మళ్లీ తలచుకుంటూ ఆనందానికి లోనయ్యాడు. చిలిపి చేష్టలు, క్లాస్ రూమ్ లో జరిగిన సరదా సంఘటనలు, శిక్షలు, మిత్రుల మధ్య జరిగిన చిన్న చిన్న మనస్పర్థలు ఇవన్నీ మళ్లీ హాస్యభరితంగా చర్చకు వచ్చాయి. పూర్వ విద్యార్థులు గుంపులుగా చేరి తమ మిత్రబంధాన్ని మరింతగా పెంచుకునేలా, ఒక్కొక్కరికి తెలియని సంగతులను ఇతరుల నుంచి తెలుసుకుంటూ, ఈ సమ్మేళనాన్ని మరింత మధురంగా మలచుకున్నారు.

### సందడిగా ఆటలు, పాటలు

ఈ కార్యక్రమంలో విద్యార్థులు చిన్న చిన్న ఆటలు ఆడి తమ చిన్నతనాన్ని మళ్లీ తలచుకున్నారు. పాత పాటలు పాడుతూ, నాటకాలుగా నటింప చేస్తూ నవ్వులతో ప్రాంగణాన్ని మార్మోగించారు. సమ్మేళనాన్ని మరింత ఉల్లాసంగా మార్చేందుకు అనేక వినోద కార్యక్రమాలు నిర్వహించారు. గురువులు కూడా విద్యార్థులతో కలిసి కొన్ని సరదా క్షణాలు గడిపారు. నాటి పాఠశాల రోజుల్లో గురువులుగా మందలించిన వారు, ఇప్పుడు విద్యార్థులతో సరదాగా పాల్గొనడం అందరిని ఆకట్టుకుంది.

### భోజన విందు - అనుబంధాలకు మరో రూపం

ఆత్మీయ సమ్మేళనం అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేశారు. భోజన సమయంలో కూడా పాత ముచ్చట్లు పంచుకుంటూ, పరస్పరం ఆదరణను వ్యక్తపరుస్తూ, తృప్తిగా సమయాన్ని గడిపారు. "ఇలా మళ్లీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది," అని ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు.






## గురువులకు ఘన సన్మానం

ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించారు. గురువులు విద్యార్థులను చూసి ఆనందంతో కళ్లు చెమ్మగిలిపోయేలా మారారు. "మీరు మమ్మల్ని మర్చిపోకుండా గుర్తు పెట్టుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది," అని భావోద్వేగంగా మాట్లాడారు. విద్యార్థుల విజయాలు తమకు గర్వకారణమని అభిప్రాయపడ్డారు.




## హృదయాన్ని తడిపిన అనుభవం

సాయంత్రం అయ్యేసరికి మళ్లీ విడిపోవాల్సిన సమయం దగ్గర పడింది. ఒక్కొక్కరు తమ తమ గమ్యస్థానాల వైపు బయలుదేరాల్సి వచ్చింది. కానీ ఈ రోజు నాటి జ్ఞాపకాలను తిరిగి తీసుకొచ్చిన మధుర ఘట్టంగా అందరి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందనే నమ్మకంతో, మరింత అనుబంధంతో వీడ్కోలు తీసుకున్నారు.




## కార్యక్రమం నిర్వాకులు

కార్యక్రమ నిర్వాహకులు పెదమల్ల విద్యాసాగర్, పెదమల్ల వెంకటేశ్వర్లు, లేడిబోయిన మంగపతి, కాంసాని నాగేశ్వరరావు, బండి లక్ష్మీనారాయణ, యాస సరస్వతి, రేవతి, శ్రీలత,సిరియాల, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సీతరాజు, రమేష్, జగదీష్ తదితరులు ఉన్నారు."ఇకముందు ప్రతీ ఏడాదీ ఈ విధంగా కలుద్దాం," అని ఒకరినొకరు మాట ఇచ్చుకున్నారు. స్నేహం కాలంతో మారదని, ఎప్పటికీ అమరంగా నిలిచిపోతుందని ఈ సమ్మేళనం మరోసారి రుజువు చేసింది. కొందరి కోసం కాలం వేచిచూడదు, కానీ కొందరి కోసం కాలం కూడా తగ్గిపోవాలి. ఈ ఆత్మీయ సమ్మేళనం అలాంటి చిరస్మరణీయ ఘట్టంగా 50 మంది పూర్వ విద్యార్థుల జీవితాల్లో నిలిచిపోతుంది. స్నేహానంద సందడి నిండిన ఈ కలయిక, భావోద్వేగాలతో కూడిన ఈ జ్ఞాపకాలు భవిష్యత్తుకు ప్రేరణగా మారుతాయి.








### యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

# ఉప ముఖ్యమంత్రి భట్టి



**బోనకల్, ఫిబ్రవరి 02, మహా:** మండల కేంద్రంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో మృతి చెందిన ఆంధ్రప్రభ విలేకరి యార్లగడ్డ శ్రీనివాసరావు తల్లి యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు.వరమ్మ చిత్రపటం వద్ద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుష్పగుచ్చాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాద సంఘటనకు సంబంధించి క్షతగాత్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ట్రాక్టర్ ఎవరదని, ప్రమాదం ఎలా జరిగిందని ప్రశ్నించగా,అక్కడ ఉన్న ప్రమాదంలో గాయపడిన మహిళ మాట్లాడుతూ ఈ సంవత్సరం సొంత ఊర్లో రైతులు మిర్చి తోటలు ఎక్కువ సాగు చేయలేదని,పనులు లేవని పక్కనే గల కృష్ణా జిల్లాలో తోటలు ఉండడంతో వెళ్తున్నామని చెప్పింది. రోజుకు ఎంత కూలి వస్తుందని అడగ్గా,రోజుకు 300 రూపాయలు చొప్పున మిర్చి తోటలు కోసేందుకు వెళ్తున్నామన్నారు.ఉపాధి హామీ పనులకు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు,ప్రస్తుతం సాగర్ నీరు వస్తుండడంతో పని చేసేందుకు కాలువల్లో నీళ్లు ప్రవహిస్తుంటాయని తెలిపారు.డిప్యూటీ సీఎం వెంట కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్,పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,వేమిరెడ్డీ శ్రీనివాస రెడ్డి,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మరీదు శ్రీను, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ముదిగొండ ఫిబ్రవరి 2(మహా ):** మండలపరిధిలో కమలాపురం మసీదు యశీదు ముస్లిం ఐక సంఘం క్యాలెండర్ తోపాటు, సంఘ సభ్యత పుస్తకాలను ముస్లిం ఐక్య సంఘం మధిర సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ ఆదివారం లాంచనీయంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఐక్యతను చాటుతూ,సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ముస్లిం ఐక్య సంఘం మధిర డివిజన్ అడ్వైజర్ గా మహమ్మద్ అజ్గర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మధిర సెంట్రల్ కమిటీ సభ్యులు జనాబ్ షేక్ గౌసిద్దీన్,కాంట్రాక్టర్ షేక్ హుస్సేన్ సాహెబ్,ముస్లిం ఐక్య సంఘం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్,ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రహమాన్,జనరల్ సెక్రెటరీ షేక్ తాజుద్దీన్ బాబా, జాయింట్ సెక్రెటరీ సలావుద్దీన్,ట్రెజరీ షేక్ ఖాసిం, కమిటీ సభ్యులు షేక్ పాషా,సత్తార్మియా,నాగుల్ మీరా,సదర్ సాహెబ్,మజీద్ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాలుగవ మహాసభ విజయవంతం



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 2, మహా:** చారిత్రక నేపథ్యం నుంచి ఆవిర్భవించిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాలుగవ మహాసభ మంచి కంటి భవనంలో దురుసోజు రమేష్ అధ్యక్షతన జరిగింది . ఈ మహాసభలో ప్రొఫెసర్ కాసిం , పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పాలకవర్గాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజలపై చేస్తున్న యుద్ధంగా అర్థం చేసుకోవాలి . అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద దేశాల మెప్పుకోసం , బహుళజాతి కంపెనీల ప్రయోజనం కోసం మన పాలకవర్గాలు పాకులాడుతున్నాయి అని అన్నారు . దేశంలోని ఆదివాసీలు , దళితులు , బలహీన వర్గాల వారు , ముస్లిం మైనారిటీలు పాలకుల అభివృద్ధి నమూనాలో సమిధలవుతున్నారు . ప్రజల అభివృద్ధి నమూనాను పక్కన పెట్టి విధ్వంసకర్త అభివృద్ధిని కొనసాగిస్తున్నారు. అధ్యక్షులు రామాటెంకి అశోక్ , ఉపాధ్యక్షులు , కుంజ రాగవులు , ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ , సహాయ కార్యదర్శి చావా రమేష్ , కోశాధికారి డి పుల్లారావు , కమిటీ సభ్యులు దూసోజు రమేష్ , ఎల్ ఎల్ పి వెంకట్ , కుంజా పావని , దశరథ్ , వెంకట్ , కే కృష్ణ , నాడి రామకృష్ణ , మేకల సతీష్ , వెంకన్న లను అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణం, కో కన్వీనర్ మెంతైన సంజీవరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటించడం జరిగింది .

# 10న నులి పురుగుల దినోత్సవం



**ముదిగొండ ఫిబ్రవరి 02(మహా ):** ఈనెల 10న నులిపురుగుల దినోత్సవం నిర్వహించినట్లు ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అంకం అరుణాదేవి తెలిపారు.ఆదివారం ఆమె పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. 1 నుండి 19సం"వయస్సుగల పిల్లలకు పాఠశాలలు,అంగన్వాడి,కళాశాలలో ఆల్బెండాజోల్ మాత్రలు ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈసందర్భంగా నులిపురుగుల నివారణ ప్రయోజనాలు వివరించారు. రక్త హీనత తగ్గి పోషణ మెరుగుపడుతుందని, మెరుగైన మానసిక అభివృద్ధితోపాటు, మెరుగైన శరీరక అభివృద్ధి చెందుతుందన్నారు. మెరుగైన అబ్యాసం,చురుకుదనంగా ఉంటూ పాఠశాలకు హాజరవుతారన్నారు.తల్లిదండ్రులు బిడ్డలకు మెరుగైన ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించే అవకాశాన్ని కోల్పోవద్దని,మీపిల్లలను నులిపురుగుల నుండి సంరక్షించుకోవాలని ఆమె సూచించారు.గోర్లు శుభ్రంగాను,చిన్నవిగానూ ఉంచుకోవాలని,ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే తాగాలని,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు, కూరగాయలను శుభ్రమైన నీటితో కడుక్కోవాలని, చేతులు ప్రధానంగా భోజనం చేసేముందు, మరుగు దొడ్డిని ఉపయోగించిన అనంతరం శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. బహిరంగ మల విసర్జన చేయరాదని, మరుగుదొడ్డిని ఉపయోగించే ముందు పాదరక్షలు వాడాలని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నులిపురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యాధికారి అరుణాదేవి చెప్పారు.

## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**ముదిగొండ ఫిబ్రవరి 2(మహా ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని,ప్రజా వ్యతిరేక బడ్జెట్ని నిరసిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముదిగొండ ప్రధాన సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో పేదలు,రైతులు,అసంఘటిత కార్మికులతో పాటు,విద్యా,వైద్య రంగాలలో త్రీవ నష్టం జరిగిందన్నారు.వివిధ రంగాలకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఆయన విమర్శించారు.ఈబడ్జెట్ కార్పొరేట్ శక్తులు,సంపన్నులు,పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ఉందని బట్టు పురుషోత్తం ఆరోపించారు.సామాన్య ప్రజల ఆహార భద్రత విధానానికి తగ్గింపులు కనపడుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు మందరపు వెంకన్న,మంకెన దామోదర్,వేల్పుల భద్రయ్య,కోలేటి ఉపేందర్ రావు,గ్రామ నాయకులు మెట్టెల సతీష్,బుర్ర ధర్మయ్య,కాంచాని లింగయ్య, రాజు,వెంకటేశ్వర్లు,జాని తదితరులు పాల్గొన్నారు.



## ధ్వజస్థంభం ప్రతిష్టామహోత్సవం

### మంత్రి పొంగులేటితో పాటు వేలాంది మంది భక్తులు హాజరు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 మహా:** మండలం లోని కోనాయిగూడెం లో శ్రీ చిట్టి ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహా ప్రతిష్ట, ధ్వజ స్థంభం ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టా, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్లగూడెం గ్రామాలకు చెందిన భక్తులు, వారి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో గ్రామం జనసంద్రంగా మారింది. వేలాది మంది భక్తుల నడుమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హజరైయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి విరాళం ను అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, మరియు ఆలయ అర్చకులు మంత్రి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామి ఆశీస్సులు అందరికి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇంగువ రామకృష్ణ, పెద్దలు రేగూరి శ్రావణ కుమార్, వడ్డె జగన్, తిగుళ్ల భాస్కర్, కొమ్మినేని విజయ్బాబు. తోట సురేష్, పగడాల సైదులు, చంద్రు ఆనందరెడ్డి, కస్తాల నాగరాజు, బోయినపల్లి ఏడుకొండలు, పాకనాటి కన్నారెడ్డి, బిందె ముత్తయ్య, బిందె సాయి, హనుమంతు, నాగేంద్రబాబు నాయుడు, నవీన్, చెరుకుపల్లి గణేష్, దేగాటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రామదాసు ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా మందిరం ను అభివృద్ధి చేస్తా.

## రూ.2.65 కోట్లతో మందిరం అభివృద్ధి





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 మహా:** భక్త రామదాసు మందిరం ను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టకునేలా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కోన్నారు. మండల కేంద్రంలోని రామదాసు ధ్యాన మందిరంలో జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవరణలోని కాంస్య విగ్రహాంకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా. ఆడిటోరియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు... భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం ను నిర్మించారని అన్నారు. అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టటం మన అదృష్టం అన్నారు. ప్రతీ సంవత్సరం రామదాసు జన్మస్థలంలో నేలకొండపల్లి లోని జయంతి ఉత్సవాలను నిర్వహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నామని అన్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ.2.65 కోట్ల నిధులను మంజూరు చేయించి ధ్యానం మందిరం అభివృద్ధి కి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్బాబు, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య, స్థానిక పెద్దలు శాఖమూరి రమేష్, భద్రయ్య, బొడ్డు బొందయ్య,మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, మైశా శంకర్, గుండా బ్రహ్మం, మామిడి సుభ్రద్ర, కైలాసపు వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 2 మహా:** ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి. పేర్కోన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో తిగుళ్ల నర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు దేవాలయంలో నిర్మించిన గదులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తల్లిదండ్రుల పేరు ప్రతిష్టను నిలిపేలా కుమారులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం ఆదర్శనీయం అన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు.ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్, ఆయన కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, పాకనాటి కన్నారెడ్డి, చంద్రు ఆనంద్రెడ్డి, తోట సురేష్, బిందె ముత్తయ్య, దేవరపల్లి సైదిరెడ్డి, కొమ్మునేని విజయబాబు,తోట చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.